మహాత్మా గాంధీ

చిరస్మరనీయులు -ఆదర్శనీయులు: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శనీయం అనుసరణీయం అని, వారు చిరస్మరణీయ్నులు అని గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొని గాంధీ గారికి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అక్టోబరు 2, 1869 లో గుజరాత్ లోని పోరుబందర్ అనే కుగ్రామంలో జన్మించారని వారు అనేక స్వాతంత్రోద్యమ కార్యక్రమాలలో పాల్గొని అహింసా మార్గాన స్వాతంత్ర్య సాధనకు ప్రజలలో చైతన్యం కలిగించి భారతదేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆంగ్లేయుల పాలననుండి విముక్తి కల్పించి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన అనేక మంది నాయకులలో గాంధీ అగ్రగణ్యుడనీ అందుకే ఆయన ప్రజల మదిలో చిరస్థాయిగా మహాత్ముడయ్యారని, జాతిపిత అయ్యారని తెలిపారు. సత్యము, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలనీ సహాయ నిరాకరణ, సత్యాగ్రహము చేపట్టి స్వాతంత్ర్య భారతావనిని మనకు అందించారని కొనియాడారు. గ్రామ స్వరాజ్యంతోనే దేశ అభివృద్ధి సాధ్యమని నమ్మి వాటి అభివృద్ధి సాధనకు కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేటి యువత గాంధీ గారిని ఆదర్శంగా తీసుకుని తమ దైనందిన జీవితంలో వారి అడుగు జాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిశోర్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి- డాక్టర్ హెలెన్

విశాలాంధ్ర- సత్యవేడు: జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ చెప్పారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ హెలెన్ ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హెలెన్ మాట్లాడుతూ నేడు భారతీయులందరూ స్వేచ్ఛ వాయువులను పీల్చగలుగుతున్నారంటే అది జాతిపిత మహాత్మా గాంధీ స్వాతంత్ర పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన టిడిపి నాయకులు పరమశివం, మునుస్వామి యాదవ్, వరలక్ష్మి, పరంధామయ్య, రామాంజులనాయుడు, గోపిరెడ్డి, నరేంద్ర, సుధాకర్ నాయుడు, సతీష్ నాయుడు, భాస్కర్, పద్మనాభ రాజు, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మీడియా రక్షణ చట్టం తేవాలి

- జర్నలిస్టుల స్థితి మెరుగుకు కమిషన్ ఏర్పాటు చేయాలి
- నిరసనలో ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ : మీడియా రక్షణకు చట్టం తెచ్చి, జర్నలిస్టుల జీవనం, వేతనం స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు మీడియా సభ్యులతో కూడిన కమిషన్ ఏర్పాటు చేయాలని ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్, కార్యదర్శి నరేంద్ర డిమాండ్ చేశారు. "సేవ్ జర్నలిజం డే" కార్యక్రమంలో భాగంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) కేంద్ర కమిటీ ఆదేశాలతో సోమవారం తిరుపతి గాంధీ విగ్రహం వద్ద యూనియన్ ప్రతినిధులు మౌన ప్రదర్శన, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గాంధీ విగ్రహానికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కూడా మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఒత్తిడులు, ఇబ్బందుల మధ్య పనిచేస్తుంటే దాడులు, హత్యలు, అరెస్టులు, మాఫియా బెదిరింపులకు ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పాల్పడడం దుర్మార్గమన్నారు. కరోనా సమయంలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు రైల్వేలో రాయితీ పాసులను తక్షణం పునరుద్ధరించి మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు, స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రజా సంఘాలు సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహారెడ్డి, పద్మనాభం, కోశాధికారి చంద్రబాబు, కార్యవర్గ సభ్యులు రాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, ,లావణ్య, రాధాకృష్ణ, యూనియన్ నాయకులు కృష్ణయ్య, గురుమూర్తి, మనోజ్, సుబ్బరాయుడు, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో జాతీయ విచారణ సంస్థ సోదాలు

విశాలాంధ్ర - చిల్లకూరు : తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలం యేరూరు గ్రామంలో జాతీయ విచారణ మరియు పరిశోధన సంస్థ అధికారులు సోమవారం ఉదయం తెల్లవారక ముందు, తమ బృందం మరియు స్థానిక పోలీసుల సహకారాన్ని తీసుకుని ఉమ్మడి నెల్లూరు జిల్లా కుల నిర్మూలన పోరాట సమితి అధ్యక్షుడు కావలి బాలయ్య అల్లీపురం ఇంట్లో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. వారు ఊహించిన విధంగా ఎలాంటి ఆధారాలు లబించక పోవడంతో వెను తిరిగి పోవడం జరిగింది. బ్యాంకు పాసు పుస్తకాలు, భూముల కు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు, ఎప్పుడో ప్రధానమంత్రి గా పివి నరసింహారావు హయాంలో జరిగిన చుండూరు నరమేధం అప్పటి కుల నిర్మూలన పోరాట సమితి పాత సంచికలు తదితరాలను దర్యాప్తు అధికారులు తమతో తీసుకొని వెళ్ళడం జరిగింది అని కావలి బాలయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈ విధంగా దౌర్జన్యం గా , ఉగ్రవాదుల మీద దాడి తరహాలో కుల నిర్మూలన పోరాట సంస్థ అధ్యక్షుడు నివాసం పై దాడికి పాల్పడటం సబబు గా లేదని బాలయ్య నిశితంగా విమర్శించారు. సమాజంలో దోపిడీ, అంటరానితనం, వివక్ష, అణిచివేత, కులాలు మరియు మతాల పేరుతో విభజించి పాలన చేస్తున్న పాలకులు, రాజ్య హింస ఉన్నంత కాలం పోరాటాలు ఉంటాయని బాలయ్య ప్రకటించారు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కాగడాల ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి: టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, బాబు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ జరిగింది.

అభివృద్ధే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన
డిప్యూటీ సిఎం నారాయణ స్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం : గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో సోమవారం ఉదయం అల్లాగుంట, అన్నూరు, ఇందిరా ఇళ్ళు, చౌటూరు, కృష్ణ సముద్రం దళితవాడ, అన్నూరు, సెట్టిగుంట ఏనాది కాలనీ ఉప్పరపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా సర్పంచ్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో అల్లాగుంటలో మంత్రి నారాయణస్వామి పై పూల వర్షం కురిపించారు. అల్లగుంటలో జాతీయ రహదారి నుండి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే మాంత్రి స్పందిస్తూ సిసి రోడ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కృష్ణ సముద్రంలో 78 మందికి ఇంటి పట్టాలు మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టలు పంపిణీ చేశారు. గత 30 సంవత్సరాలు ఇంటి పట్టాల కోసం పోరాడుతూ ఉంటే డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో పట్టాలు మందులు కావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ సుందర్ రాజ్, వైసిపి నాయకులు ఏకాంబరం, హమీద్ పేర్కొన్నారు. నేటికీ కల నెరవేరిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అల్లగుంట లో సర్పంచ్ సుందర్ రాజ్ ఆధ్వర్యంలో క్రెన్ తో గజమాల వేసి స్వాగతం పలికారు. అదేవిధంగా కష్టసముద్రంలో ఏకం వరం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో గజమాలవేసి ఘనంగా సన్మానించారు.

అహింసా మార్గంలో నడుద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రతి మనిషి అహింసా మార్గంలో నడిచి విజయ తీరాలకు చేరాలని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి, అడిషనల్ జూనియర్ జడ్జి కృష్ణప్రియ కోరుకున్నారు. శ్రీకాళహస్తి న్యాయస్థానం ఆధ్వర్యంలో సోమవారం గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదా యకం అన్నారు. అహింస మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన స్వరాన్ని పెంచిన భారత జాతీయ ఉద్యమ నాయకుడు మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగి చేతి వాటం

మెప్మాలో రూ.20లక్షలు స్వాహా..?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : అధికారం... అవకాశం... రాజకీయ అండ ఉంటే అవినీతికి అంతేముంటుంది చెప్పండి. శ్రీకాళహస్తి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఇదే జరిగింది. ఈ విభాగంలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి 'అధికారం' అండ చూసుకుని ఏకంగా రూ.20లక్షలు స్వాహా చేసింది. ఇందుకోసం నకిలీ సభ్యులను సృష్టించింది. స్వయం సహాయక సంఘానికి రుణం మంజూరులో పాటించాల్సిన నిబంధనలు గాలికి వదిలేసింది. అయినా బ్యాంకు అధికారి రుణం మంజూరు చేయడం వెనుక అనుమానాలు తలెత్తుతున్నాయి. రుణం మంజూరు చేసిన బ్యాంకు అధికారి బదిలీపై వెళ్లడం... ఆయన స్థానంలో కొత్త అధికారి బాధ్యతలు చేపట్టడంతో ఈ అవినీతి వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో కొత్తపేట ప్రాంతానికి చెందిన ఓ స్వయం సహాయక సంఘంలో 12మంది సభ్యులు ఉన్నట్లు ఆన్ లైన్ లో పొందు పరిచారు. ఇందులో పది మంది సభ్యులకు రూ.20లక్షలు రుణం మంజూరు చేయాలని మెప్మాలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి వీఎంసీ కూడలి సమీపంలో ఓ బ్యాంకు అధికారులను కోరారు. రుణం కోసం కేవలం నాలుగు పేజీల డాక్యుమెంటు మాత్రమే వారికి అందజేశారు. సాధారణంగా స్వయం సహాయక సంఘానికి రుణం మంజూరు చేయాలంటే సభ్యుల గ్రూపు ఫోటో సమర్పించాలి. వారి వ్యక్తిగత ఖాతాకు సబంధించి జిరాక్స్ ప్రతులు అందజేయాలి. ఎస్ హెచ్ జీలో సభ్యులు తీర్మానం చేయాలి. సంఘం పొదుపు ఖాతాలో రుణం విలువలో 10శాతం డిపాజిట్ ఉండాలి. ఈ ఖాతాలో లావాదేవీలు జరిగి ఉండాలి. సభ్యులకు రుణం ఇచ్చే ముందు వెరిఫికేషన్ చేయాలి. ఈ సంఘ సభ్యులు స్థానికంగా నివాసం ఉండాలి. అయితే ఈ స్వయం సంఘానికి రుణం మంజూరులో అధికారులు ఈ నిబంధనలు పాటించలేదు. వ్యక్తిగతంగా కూడా ఓ సభ్యురాలు పోటో సమర్పించ లేదు. అంతే గాకుండా ఓ సభ్యురాలు ఫోటో స్థానంలో శ్రీకాళహస్తి పట్టణంలోని సంత మైదానం ప్రాంతానికి చెందిన మాజీ రీసోర్స్ పర్సన్ ఫోటో ఉంచారు. ఆమె పోటో పక్కన వేరే మహిళ ఆధార్ నంబరు వేశారు. ఇక ఈ సంఘంలో 12మంది సభ్యులను ఆన్ లైన్ చేయగా... పది మంది పేరిట రుణం మంజూరు చేశారు. ఈ రుణం పొందిన వారిలో బాపట్ల జిల్లా చీరాలకు చెందిన వారు ఇద్దరు ఉన్నారు. మరో ఇద్దరు నగరి సమీపం లోని టీఆర్ కండ్రిగకు చెందిన వారుగా వార్డు సచివాలయ లాగిన్ లో చూపిస్తోంది. బాపట్ల జిల్లా చీరాలకు చెందిన వారికి శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని స్వయం సహాయక సంఘం ద్వారా ఎలా రుణం మంజూరు చేశారో అర్థం కావడం లేదు. అదేవిధంగా నగరి పరిధిలోని టీఆర్ కండ్రిగకు చెందిన ఇద్దరు మహిళలకు ఈ సంఘం ద్వారా రుణం మంజూరు చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఇక ఈ సంఘంలో శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీకి చెందిన సభ్యురాలు ఒకరు... ఎంఎంవాడకు చెందిన వారు ఒకరు... కొండమిట్ట ప్రాంతానికి చెందిన వారు ఒకరు ఉన్నట్లు చూపారు. డాక్యుమెంటేషన్ లో సభ్యుల సంతకాలు కూడా ఫోర్జరీ చేశారు. శ్రీకాళహస్తి మెప్మాలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి తన 'చాతుర్యం' ప్రదర్శించి ఈ రుణం మంజూరు చేయించుకుని స్వాహా చేసిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. డాక్యుమెంటేషన్ లో కూడా కేవలం ఈ మహిళా ఉద్యోగి సంతకం మాత్రమే ఉంది. ఆ ప్రాంతానికి చెందిన రీసోర్స్ పర్సన్ సంతకం లేదు. ఆర్ పీతో సంబంధం లేకుండానే ఆమె లాగిన్ లో సీడింగ్ చేసి ఆ జాబితాను బ్యాంకు అధికారులకు ఇచ్చారు. బ్యాంకు అధికారులు మెప్మా ఆధార్ సీడింగ్ సక్రమంగా పరిశీలించకుండానే ఒక్కొక్క సభ్యురాలికి రూ.2లక్షలు వంతున రూ.20లక్షలు రుణం ఆ సంఘానికి మంజూరు చేశారు. మొదటి రోజున ఆ సంఘ సభ్యులకు రూ.16లక్షలు ఇచ్చారు. మిగిలిన రూ.4లక్షలు రెండు విడతలుగా ఇచ్చారు. ఇక్కడ మనకు మరో విషయం బయట పడింది. బ్యాంకులో ఇచ్చిన ఫోటోలకు... ఆధార్ కార్డులో ఉన్న ఫోటోలకు చాలా వాటికి సంబంధమే లేదు. సరైన ఆధారాలు లేకుండా రూ.20లక్షలు రుణం మంజూరు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. వాస్తవానికి ఈ సంఘం సభ్యులు ఇంతకు మునుపు చెన్నై రోడ్డులో గల ఓ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు. ఆ బ్యాంకులో రుణం చెల్లింపు పూర్తి కాకుండానే మరో బ్యాంకు ద్వారా ఈ రూ.20లక్షలు రుణం పొందారు. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధం. ఇక బ్యాంకు మంజూరు చేసిన రుణం సభ్యుల ప్రమేయం లేకుండానే నగదు డ్రా చేశారనే అభియోగం ఉంది. ఇందుకోసం సదరు మహిళా ఉద్యోగి తన పరిచయం, పలుకుబడి ఉపయోగించినట్లు తెలుస్తోంది.

ఒక్కరికే సాధ్యమా...?

శ్రీకాళహస్తి మెప్మాలో వెలుగు చూసిన అవినీతి మహిళా ఉద్యోగి ఒక్కరే చేయడం సాధ్యం కాదని... ఇందుకు ఇతరులు కూడా సహకరించి ఉంటారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మెప్మాలో పని చేసే కొంతమంది కలసి ఈ సొమ్ము స్వాహా చేసి ఉంటారని చెబుతున్నారు. అధికారుల సహకారం లేకుండా ఇలా చేయడం సాధ్యం కాదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఆరేళ్లుగా శ్రీకాళహస్తిలో తిష్ట

మెప్మాలో రూ,20లక్షలు స్వాహా చేసిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగి ఆరేళ్లుగా శ్రీకాళహస్తిలోనే తిష్ట వేసింది. సాధారణంగా మూడేళ్లలో బదిలీ కావాలి. ఉన్నతాధికారులు ఈమెను బదిలీ చేసినా తన పలుకుబడిని ఉపయోగించుకుని మళ్లీ ఈమె శ్రీకాళహస్తికి వచ్చేస్తోంది. గతంలో కూడా ఈమెపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈమె అవినీతిపై పోలీసులకు కూడా కొందరు ఫిర్యాదు చేశారు. అయితే రాజకీయ పలుకుబడితో తనపై చర్యలు తీసుకోకుండా చేసుకోగలిగింది. ఇపుడు మళ్లీ ఈమెపై ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు ఈమెపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగు చూడనున్నాయి. అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం.

గ్రామసభ నిర్వహించిన సర్పంచ్

విశాలాంధ్ర - నారాయణవనం : నారాయణవనం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ శారద గణేష్ ఈవో షణ్ముఖం పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డ్ మెంబర్లు ఎంపీపీ దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ సొరకాయలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ శారదా గణేష్ మాట్లాడుతూ పరిశు ద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్ శారద గణేష్ అన్నారు. రాష్ట్రంలో గాంధీజీ కలలు కన్న గ్రామ సర్వ రాజ్యాన్ని గ్రామ/ వార్డు సచివాలయాలు పెట్టి నిజం చేసి చూపించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొనియాడారు. అనంతరం పరిశుద్ధ కార్మికులకు వర్షంలో తడవకుండా ఉండడానికి వారికి రైన్ కోట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద గణేష్ ఈవో షణ్ముగం. మండల కన్వీనర్ సొరకాయలు. ఎంపీపీ దివాకర్ రెడ్డి. డిసిసి డైరెక్టర్ ఊరప్ప. దురై రాజు. అన్నాదురై. కలవానంన్. వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బందిలు పరిశుద్ధ కార్మికులు. తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలిలో చేరిన మహిళా కోలాట బృందాలు

మహిళా కోలాట కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి
ప్రతి కళాబృందానికి కొండ పైన ప్రదర్శన కు అనుమతి మంజూరు చేయాలి
ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని సోమవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సరుకుల వద్ద జిల్లా లో ఉన్న అన్నీ రకాల కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసి కొండ పైన ప్రదర్శన కు అనుమతి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు సోమవారం పుత్తూరు మండలం లో మహిళా కోలాట బృందాల ఆధ్వర్యం లో స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ర్యాలీ గా వచ్చి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన్ లో కోలాట బృందం గురువు ఎన్ ముకుంద అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది ఈ సమావేశం నకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి హాజరైనారు. ఈ సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయం గ్రామీణ జానపద కళలు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జానపద కళలు మరుగున పడకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర వ్యాప్తంగా బతికిస్తు వారికి అండగా ఉంటూ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రెండు రెక్కల కష్టం తో జీవనం సాగిస్తున్న పేదలు తమ శ్రమ ను మరచి పోవడానికి కోలాటం చెక్క భజన కళలు ఎంతో దోహద పడుతాయని అన్నారు . పేదలకు అన్నీ రకాల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా అండగా ఉంటుందని కళాకారులకు భరోసా ఇచ్చారు అదే విధంగా కళాకారుల గుర్తింపు కార్డులు పంపిణీ కోసం దరఖాస్తు లు తీసుకునే ఆఖరు తేది అక్టోబర్ 6 అని చెప్పడం భావ్యం కాదని, తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా మాట్లాడుతూ కోలాట బృందం లో ఉన్న వారందరూ మహిళలే కాబట్టి అన్నీ మహిళా సమస్యల్లో మీకు తోడుగా ఉంటామని అన్నారు ఎ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ మాట్లాడుతూ కళాకారుల అందరూ కష్టజీవులే అని మీకు రావాల్సిన హక్కుల కోసం మీతో కలిసి పనిచేస్తామని అన్నారు ఈ సమావేశం లో సీపీఐ పుత్తూరు మండల కార్యదర్శి మహేష్ కోలాట బృందాల గురువు ఎన్. ముకుంద, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింకా నాగరాజు సహాయ కార్యదర్శి డప్పు సూరి గోపి, ప్రభావతి, అమరమ్మ ,దేశమ్మ, నారాయణమ్మమ, రవి దీపక్, హిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గూడూరులో "సేవ్ జర్నలిజం డే"

విశాలాంధ్ర - గూడూరు : ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ యు డబ్ల్యూ జే) ఆధ్వర్యంలో గూడూరు లో సోమవారం "సేవ్ జర్నలిజం డే" నిర్వహించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతిన దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం డే" ను పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జే యు) ఇచ్చిన పిలుపు మేరకు గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు స్థానిక గాంధీబొమ్మ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ యుడబ్ల్యూజే నియోజకవర్గ ప్రతినిధి షేక్ జమా లల్లా మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళగా రాష్ట్రంలో పేరుకుపోయిన జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పేటేటి గిరీష్ కుమార్, యాక్ట్ శ్రీను, ఖాదర్, సుధాకర్ రావు, సురేష్, టాం టామ్ రాజు, భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మీ విశ్వాసమే జగనన్న శ్వాస
- సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మునుపెన్నడు లేనివిధంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్నది.మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి దిశా నిర్దేశంచేశారు. మండలంలోని నీర్పా కోట గ్రామంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు సోమవారం ప్రజా తీర్పు పుస్తకం ఆపు బాబు మేము నమ్మం జగనే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి ఆదేశాల మేరకు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించారు. మండలంలోని పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచులు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు , జేసిఎస్ కన్వీనర్, సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. అక్టోబర్ 11 వ తారీకు నుండి నవంబర్ 11వ తేదీ వరకు వాడ వాడలా జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు డిస్ ప్లే బోర్డ్ ల ద్వారా పల్లి ప్రజలకు విశ్లేషిస్తారన్నారు. ఆంధ్రాకు జగనే కావాలి' అనే నినాదంతో ప్రజలందరితో మమేకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్టోబర్ 9వ తేదీన స్వీకారం చేయనున్నారు ప్రతి సచివాలయం పరిధిలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అందచేసిన సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డుల ఆవిష్కరణలు, మన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి సచివాలయం పరిధిలో పార్టీ మండల అధ్యక్షుడితో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు బాధ్యతగావ్యవహరించి పల్లెనిద్ర చేయాలని సూచించారు. ప్రతి క్లస్టర్ పరిధిలో రోజుకు 10 నుంచి 15 గృహాలను సందర్శించే విధంగా చూడాలని తెలిపారు. ప్రచారానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి, జడ్పిటిసి ఆరణి ప్రతిమ, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, జొన్నల గోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఉగ్గు మూడి సంధ్య, జెసి ఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, ఇమామ్ భాష, బి ఎన్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కె ఎం రాజా, కేతారి హరి ప్రసాద్, దేవత సంజీవయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కారణి హరిబాబు, భవాని శంకరాపురం సర్పంచ్ చింతా రాజయ్య, తులసి యాదవ్, వెంకటయ్య యాదవ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రధాని నరేంద్ర మోడి పుట్టినరోజు పురస్కరించుకొని చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీకాళహస్తిలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి, నియోజక వర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ అధ్వర్యంలో బిజేపి నాయకులు పేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. జాతీయ పార్టీ ఆదేశాలు మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సూచనలు మేరకు ప్రధానమంత్రి "నరేంద్ర మోదీ" జన్మదినోత్సవం సందర్భముగా గత నెల 17వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు సేవా పక్షోత్సవ కార్యక్రమములో భాగంగా సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని దేవస్థాన గాలిగోపురం దగ్గర పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమములో అసెంబ్లీ పార్టీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పా ప్రసాద్, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కో కన్వీనర్ సొట్ట సుకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండేటి గోపాల్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు బి.డి. బాలాజీ, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఉపాధ్యక్షులు మన్న సముద్రం చెంగల్ రాయులు రెడ్డి, లింగాబత్తిన గోపాల్, ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, సి.సుబ్రహ్మణ్యం, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇమిడి శెట్టి మోహన్ రావు, జి.వి.అమర్నాథ్, మాజీ జిల్లా సభ్యులు శ్రీపురం సుధాకర్ , శేషు కుమార్, కార్యదర్శి నజ్జా హరీష్, పుచ్చకాయల రమేష్ యాదవ్, శేఖర్, యువ మోర్చా అధ్యక్షడు తానికొండ్ల భరత్, రాజా నరసింహులు, సాయి, రవి, జిత్తు అబ్దుల్లా, నరేష్, గురప్ప, మైనారిటీ మోర్చా సభ్యులు ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావంగా టిడిపి శ్రేణులు దీక్షలు

విశాలాంధ్ర వెంకటగిరి : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా సత్యమేవ జయతే దీక్షలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు మరియు భువనేశ్వరమ్మ లకు సంఘీభావంగా వెంకటగిరి పట్టణం నందు నియోజకవర్గములోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు తో కలిసి మహాత్మా గాంధీ మరియు చిత్ర పటాలకు పూలమాల వేసి నివాలర్పించి దీక్షలో కూర్చున్న కురుగొండ్ల రామకృష, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకల్లో మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మహాత్మా గాంధీ మార్గమైన "సత్యమేవ జయతే" నేటి పరిస్థితుల్లో అనుసరణీయమని, ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్, కమిషనర్ దామల చెరువు హరిత అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, రెవిన్యూ ఆఫీసర్ లోకేశ్వర వర్మ, కార్పొరేటర్లు, అధికారులు పుష్పాంజలితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ లు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మహనీయుడు గాంధీజీ అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఎప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. నేటి యువత అహింసా మార్గాన్ని అనుసరించి గాంధీజీ మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఆ మార్గం ద్వారా నేటి యువత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శైలజ, రేవతి, ఆదిలక్ష్మి, వట్టికుంట నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నతులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలు

విశాలాంధ్ర - గూడూరు : గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని పురస్కరించుకుని గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్ర దాతృత్వంతో గూడూరు పట్టణంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు నివాళులర్పించారు. పట్టణంలోని ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు బ్రెడ్, పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. సరస్వతి శిశు మందిరంలో ఇద్దరు నిరుపేద మహిళలకు రెండు కొత్త కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. 50 మంది పేదలకు చీరలు, పంచెలు అందించారు. చెన్నై నాటి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మన దేశ ప్రజలకు శుభదినమన్నారు. మానవాళిని ప్రభావితం చేసిన నాయకుడు త్యాగనిరతి మానవ విలువలు ఉన్న మహోన్నత వ్యక్తి గాంధీజీ అయితే, తొలి తరం నాయకుల లోని ఒకరు త్యాగానికి నిజాయితీకి మారుపేరైన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు. రవిచంద్ర అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివయ్య, ట్రెజరర్ వీరేంద్రనాథ్ లయన్స్ క్లబ్ సభ్యులు సోమశేఖర్ రెడ్డి చెంచురామయ్య మదన మేటి రమణయ్య జగదీష్, చంద్ర, రూపేష్ రెడ్డి, మస్తానయ్య, అక్కన రమణయ్య, డాక్టర్ చంద్రహాస్, కళ్యాణ సాయి పాల్గొన్నారు.

సబ్ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జర్నలిస్టుల భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి

చిత్తూరులో గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన జర్నలిస్టులు

విశాలాంధ్ర -చిత్తూరు : జర్నలిస్టుల సంక్షేమానికి భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లోకనాథన్, చిత్తూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సేవ్ జర్నలిజం లో భాగంగా సోమవారం చిత్తూరు నగరంలోని గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కరోనాలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని, వెజ్ బోర్డును పునరుద్ధరించాలన్నారు.అర్హత ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ మంజూరు చేయాలని, ఇంటి పట్టాల పంపిణీ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో చిత్తూరు క్లబ్ కోశాధికారి పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు .

అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన గాంధీ

విశాలాంధ్ర -పాకాల : అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణస్వామి తెలిపారు. సోమవారం గాంధీజీ జయంతి సందర్భంగా నారాయణస్వామి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లాంటి ఎన్నో పోరాటాలు చేసి భారతజాతిని ఏకతాటిపై నడిపి భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప మహనీయులు మహాత్మా గాంధీ అని తెలిపారు. స్వాతంత్రం సాధించడం కోసం మహాత్ముని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్ , రవి, రియాజుద్దీన్ ,మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలను ప్రజలు పాటించడం ఎంతో అవసరం

విశాలాంధ్ర - కుప్పం : గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్సీ కే.ఆర్.కే భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధేయ వాదాన్ని ప్రజలు అలవర్చుకోవాలని , తద్వారా ప్రజా శాంతికి ఎలాంటి భంగం ఉండదన్నారు. నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారంని అలవర్చు కోవడం వలన ఎన్నో ఉపయోగాలు వున్నాయని తెలిపారు. అనంతరం భారత రెండవ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శరవణన్, ఎంపీపీ అశ్విని మురుగేష్, కుప్పం మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడాల్సిందే:టిడిపి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ గంగాధరనెల్లూరు నియోజకవర్గ కేంద్రంలోని నిర్వహించిన సత్యమేవ జయతే దీక్ష లో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. ఈ క్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెదురుకుప్పం క్లస్టర్ ఇన్చార్జి టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి పి.మోహన్ మురళి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినట్టు, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడాల్సి వస్తుందని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో చెత్త ను ఎలా తొలగించామో రాజకీయాల్లో ఉన్న చెత్తను కూడా బయటకు తీసే బాధ్యత ప్రజలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా స్వామ్యబద్ధంగా పాలన అందించాల్సిన ప్రభుత్వాలు ప్రజలను ,చట్టాలను భక్షించే పరిస్థితి కి వచ్చేశాయి అని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్, టీడీపీ నేతల పై వేధింపులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారనీ ఆవేదన వ్యక్త పరిచారు. కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి, మునిచంద్రారెడ్డి,బియ్యం రవి,చంగ్రాయిరెడ్డి, నాగరాజరెడ్డి,వర్మ,నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర ఐరాల : వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయ సూర్య కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈవో ఎస్ వి కృష్ణారెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు డీఎస్పి శ్రీనివాస్ మూర్తి, పర్యవేక్షకులు కోదండపాణి, సీఐ రవి శంకర్ రెడ్డి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సత్యమేవ జయతే దీక్ష

విశాలాంధ్ర - పాకాల : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పులివర్తి నాని సోమవారం పాకాల మండలంలోని దామలచెరువు హై స్కూల్ గేటు లో చిత్తూరు ం కర్నూలు జాతీయ రహదారిపై సత్యమేవ జయతే దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార మదం తో పోలీసు వ్యవస్థని అడ్డం పెట్టు కొని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి 24 రోజులుగా జైలులో ఉంచడం చాలా బాధాకరమన్నారు. ఈ అక్రమ అరెస్టు కు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఈ ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని. వచ్చే ఎన్నికల్లో వైసిపి తుడ్చిపెట్టుకుపోవడం ఖాయమని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా గాంధీ జయంతి రోజున సత్యమేవ జయతే దీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . పులివర్తి నాని చేపట్టిన దీక్షలో టిడిపి నాయకులతోపాటు జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పులిచెర్ల- కల్లూరు:-పులిచెర్లలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, సర్పంచు రాణి, ఎంపీటీసీ మంజుల, ఎంపీడీవో రాజశేఖర్ బాబు,ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి, వైసిపి నాయకులు గోవిందరెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మునస్వామి, ప్రభాకర్,ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి నిరంతర కృషి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ ఎస్. ఏ షూకూర్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అర్హులైన అందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించామని మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి యుగంధర్ గ్రామపంచాయతీకి మంజూరైన నిధులు ,వ్యయాలు తదితర వాటిని సమగ్రంగా వివరించారు. ఈ గ్రామ సభలో ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.ఎస్ .రెడ్డి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం

సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర కార్యదర్శి వి సి గోపీనాథ్ నాయకత్వంలో చిత్తూరులోని మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నగ్రామ స్వరాజ్యాన్ని అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తీవ్రంగా విమర్శించారు. ఎప్పుడైతే గ్రామాలు అభివృద్ధి చెందుతాయో పట్టణాలు, నగరాలు కూడా అభివృద్ధి వైపు నడుస్తుందని అన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14, 15 ఫైనాన్స్ నిధులను గ్రామపంచాయతీలు అభివృద్ధి కోసం కేటాయించకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పంచాయతీ గ్రామాలను అభివృద్ధి చేయకుండా సంబంధించిన నిధులను కూడా పక్కదారి పట్టించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.గ్రామాల్లో ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిగా ఎన్నుకొనబడిన గ్రామ సర్పంచ్లకు ప్రభుత్వ విధానాల వల్ల గౌరవం పోయిందని ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఏమి చేయలేని పరిస్థితులు సర్పంచులు కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, రాష్ట్రంలో దళితుల,గిరిజనుల,ముస్లిం, క్రిస్టియన్ల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలని,జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడాలని సిపిఐ నాయకులు ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి సీ గోపీనాథ్, కే మణి, బి ఆరుముగం రెడ్డి, కే.విజయ గౌరీ, ఏ జమీలాభి, బి కుమారి,వి కోమల, రోజా తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ పేదలకు అండగా నేనుంటా:ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : మహాత్మా గాంధి జయంతి సందర్భంగా గుడి పల్లి మం. పొగురు పల్లి గ్రామం లో పంచాయితీ సచివాలయం లో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంగ వైకల్యం కలిగి నడవలేని స్థితిలో వున్న వారికి ఐదు మందికి మూడు చక్రాల సైకిళ్ళునుఎమ్మెల్సీ భరత్ ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలకు అండగా నేనుంటా అని, ఈ రోజు మహాత్మా గాంధీజీ ని స్మరించుకుంటూ వికలాంగులకు చేయూత నిచ్చేలా మూడు చక్రాల సైకిళ్ళు ప్రధానం చేయడం సంతోష దాయకం అని అన్నారు. అదే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి గోపి, పొగురు పల్లి సర్పంచ్, వైస్ ఎంపీపీ , వైసిపి నేతలు హరి నాథ్ రెడ్డి,శివరాజ్, వెంకటేష్ రెడ్డి, విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు

చేసిన తప్పులను సరిదిద్దుకుంటే జీవితం బాగుంటుంది

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ

విశాలాంధ్ర -చిత్తూరు: చేసిన తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని, న్యాయ సేవకు కూడా నోచుకోలేని పలువురికి సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవలు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలు లో ఖైదీల దినోత్సవం జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ,జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ ముఖ్య అతిధులు గా విచ్చేయగా ... అడిషనల్ ఎస్పీ సుధాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కరుణ కుమార్ మాట్లాడు తూ చేసిన తప్పిదాలను సరిదిద్దుకునే అవకాశంఉంటుందని, న్యాయ సేవకు కూడా నోచుకోలేని పలువురికి సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ సేవలు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఖైదీల సంక్షేమం మరియు ఆరోగ్యం కోసం జైలు అధికారులతో కలిసి క్యాంపులను నిర్వహించడం జరుగుతుందనన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు ఖైదీలలో నైపుణ్యత తో విడుదల అయ్యాకసత్ప్రవర్తనతో మేలిగేటట్లు చూస్తామని అన్నారు. రానున్న కాలంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఖైదీలుగా ఉన్న వారికి న్యాయ సహాయం అందించేందుకు ప్రభుత్వం వైపు నుంచి తగు చర్యలుతీసుకోవాలని ఆదేశించడం జరిగిందనన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ పుట్టుకతో ఎవరు ఖైదీలు కారని ఆవేశంతో చేసిన చిన్న చిన్న తప్పుల కు జైలుకు రావడం జరుగుతుందని ఈ జైలు జీవితంలో మంచి మార్పులు తెచ్చుకొని జీవితాన్ని సుఖమయం చేసుకునేలా చూడాలనన్నారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి ఈ జైలు ఉంటుందని ప్రస్తుతం జిల్లా జైలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, ఖైదీల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించడానికి వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచడం జరిగిందన న్నారు.గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు. జైల్లో నిరంతరం వారిలో మార్పుకు కృషి చేసే వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్,బ్రహ్మ కుమారి వారికి జ్ఞాపికలు అందజేశారు.

స్వచ్ఛ చిత్తూరుకోసం కలిసికట్టుగా పనిచేద్దాం: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : స్వచ్ఛ చిత్తూరు కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని కలెక్టర్ ఎస్ షన్మోహన్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి, స్వచ్ఛత హీ సేవా ముగింపు పురస్కరించుకొని సోమవారం గాంధీ విగ్రహ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ పాల్గొన్నారు. స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, డ్వాక్రా మహిళలకు నిర్వహించిన రంగోలి పోటీలను తిలకించారు. పరిశుభ్రతా కార్యక్రమాల్లో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు, స్వయం సహాయక మహిళలను అభినందించారు. పరిశుభ్రత కార్యక్రమాలు నిరంతరం కొనసాగానాలన్నారు. నగర కమిషనర్ అరుణ మాట్లాడుతూ. నగరంలో గడిచిన రెండు వారాలుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువతను భాగస్వాములను చేసి అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో రేణుక, ఎంహెచ్వో లోకేష్, నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లులో గాంధీ జయంతి

విశాలాంధ్ర -చిన్నగొట్టిగల్లు : అహింసా మార్గంలో పయనిద్దాం చిన్న గొట్టిగల్లు. జాతిపిత మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా మార్గంలో పైనిద్దామని ఎంపీపీ గంధర్ రెడ్డి అన్నారు గాంధీ జయంతి పురస్కరించుకొని చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో కార్యాలయం వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం అహింసా మార్గంలో భారతదేశానికి స్వతంత్ర ఫలాలను అందించారన్నారు. యువత గాంధీని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచే నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర , భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి, శివారెడ్డి గాంధీజీ గురించి గొప్పగా మాట్లాడి ఆయన యొక్క మంచితనాన్ని ప్రజలందరూ గుర్తించాలని తెలియజేశారు ఈ సందర్భంగా అందరూ సత్యమేవ జయతే అని పాటించాలని కోరారు

మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పలమనేరు: చిత్తూరు పార్లమెంట్ పలమనేరు నియోజకవర్గం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఒకరోజు దీక్షకు సంఘీభావంగా పలమనేరు నియోజకవర్గంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,బైరెడ్డిపల్లి, వి.కోట, గంగవరం, పెద్దపంజాణి, పలమనేరు పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ఆర్ వి బాలాజీ,రంగనాథ్, సోమశేఖర్, ఆనంద్, ఆర్ బీసీ కుట్టీ, నాగరాజు రెడ్డితో పాటు సుబ్రహ్మణ్యం గౌడ్, చాంద్ భాష, గిరిబాబు, నాగరాజు, చౌడప్ప, జగదీష్ నాయుడు,రామ్మూర్తి నాయుడు, శ్రీధర్ మహిళా నాయకురాళ్లు శివకుమారి,ప్రమీల, వెంకటరమణ, భాస్కర్, సుధాకర్, లోకేష్, సెల్వరాజ్,గణేష్, వీరప్ప,రెడ్డప్ప, అప్రోచ్, లాయర్లు లక్ష్మీపతి, భాస్కర్,లోకేష్, లక్ష్మణ్, చంద్రశేఖర్, జగదీష్,తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ,లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి

విశాలాంధ్ర-పలమనేరు: స్థానిక పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం ఉదయం అహింసా సత్యాగ్రహం నిరాదీకరణ గాంధీయ వాద సిద్ధాంతకర్త గాంధీ జై జవాన్ జై కిసాన్ సిద్ధాంతకర్త లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూల దండలు వేసి 154వ జన్మదినోత్సవాలను ఘనంగా జరుపుకున్నామని గ్రంథాల అధికారి హేమంత్ కుమార్ తెలిపారు.

సూర్య ప్రభ వాహనంపై గణనాథుడు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం రాత్రి సూర్యప్రభ వాహనము పై శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారు కాణిపాకం గ్రామ పురవీధులు గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనం మిచ్చారు .ఈ సందర్భంగా సూర్యప్రభ వరుస ఉత్సవ ఉభయదారులుగా శ్రీమతి సి. రాజమ్మ మరియు కీర్తిశేషులు సి రాజశేఖర్ నాయుడు గార్ల కుమారులు ఇంద్రసేనాయుడు మరియు బ్రదర్స్ బొమ్మసముద్రం వ్యవహరించారు.ఈమేరకు ఆలయ ఉభయదార్లు పగలు స్వామివారి మూలవిరాట్ కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో వెంకటేశు,ఏ ఈవోలు విద్యాసాగర్ రెడ్డి,రవీంద్రబాబు, హేమమాలిని, ఎస్వీ క్రిష్ణా రెడ్డి, హరి మాధవరెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు యస్.సోమశేఖర్,ఈఈ వెంకట నారాయణ, ఆలయ సూపర్ డెంట్లు కోదండపాణి, శ్రీధర్ బాబు,రంగస్వామి,టెంపుల్ ఇన్ స్పెక్టర్ లు పి.బాబు,పి.సురేష్ బాబు లతో పాటు ఆలయ సిబ్బంది, ఆలయ ఉభయదార్లు,వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణం కోసం విరాళాలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో వెలసిన శ్రీ స్వయంబేశ్వరస్వామి ఆలయ ఆవరణలో బడుగు బలహీన వర్గాల కోసం ఆలయ నిర్వాహకులు గ్రామస్తుల సహాయ సహకారాలతో నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణం కోసం దాతలు విరాళాల ను విరివిగా అందిస్తున్న రని ఆలయ ధర్మకర్త బి.వి.సోమశేఖర్ తెలిపారు. ఈ క్రమంలో సోమల మండలం నకు చెందిన కరకమంద వాస్తవ్యులు వైకాపా నాయకులు మొగిలప్పగారి వాసుదేవకుమార్ సతీమణి మాజీ వైస్ ఎం.పి.పి లలిత దంపతులు కుమారుడు ఎం.ఉదయ్ కుమార్ సతీమణి నిరోష్ని దంపతులు కుమార్తె సహస్ర సువాష్ని లు తమ వంతు సహకరిస్తూ కళ్యాణ మండపం నిర్మా నం కొరకు ఆలయ ధర్మ కర్త బి.వి.సోమశేఖర్ కు రూ.50 ,000/ల నగదు ను అందజేసారు. ఈ కార్యక్రమంలో సిద్ద మల్లయ్య ,తమ్మిశెట్టి సోమశేఖర్ ,ముని వెంకటప్ప,శంకర,జగన్మోహన్ ,లింగన్న ,లక్ష్మీనారా యణ తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. అందులో భాగంగా పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు మండల అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో చైర్మన్ అలీమ్ భాష అధ్యక్షతన పార్టీ నాయకులు కో ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లుతో కలిసి గాంధీజీ విగ్రహమునకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కొండవీటి నాగభూషణం కొండవీటి నాగేంద్ర ఎండి రహంతుల్లా మనోహర్ జేఎంసి నర్సింలు రేష్మ భారతి సాజిద చందా రెడ్డి యాదవ్ నాగరాజు రెడ్డి అమర్నాథ్ రెడ్డి కొత్తపల్లి చెంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రభాకర్ నాయక్ ప్రభాకర్ రెడ్డి అధికారులు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఎండిఓ నారాయణ సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలను పేదలందరికీ అందించాలి : ఎంపీపీ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను మండలంలోని ప్రతి పేదవానికి అందించేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ గ్రామస్థాయి అధికారుల నుంచి మండల స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ అంకిత పనిచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. మిట్టుకురుపల్లి గ్రామంలో అంగన్వాడి కార్యాలయం ముందు ఉన్న పేడ దిబ్బలను వెంటనే తొలగించాలని ఎంపిపి వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. రెవిన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తహ సిల్దార్ కుమారస్వామి తెలిపారు. జెడ్పిటిసి కేశవులు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో మేరకు 2003 ముందు ఉన్న డీకేటి భూములన్నింటినీ సెటిల్మెంట్లు భూములుగా మార్చడానికి తహ సిల్దారు, వీఆర్వోలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటానికి సర్పంచులు నివాళులు

విశాలాంధ్ర-కార్వేటినగరం : మండలంలోని కత్తెరపల్లి సచివాలయంలో సోమవారం మాత్మ గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన సర్పంచులు నవీన గుణవతి లోకనాథం నాయుడు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. పలువురు గాంధీ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుప్పయ్య, అర్జునయ్య, కుప్పారెడ్డి,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జెసిజె కోర్టు ఆవరణలో స్వచ్ఛతహి కార్యక్రమం

జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ పి. రవి

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ సమీపంలోని జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో జడ్జ్ పి.రవి ఆధ్వర్యంలో స్వచ్ఛతహి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఆ మేరకు ముందుగా ర్యాలీను చేపట్టి అనంతరం కోర్టు ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తాచెదారంను జడ్జ్తో పాటు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు న్యాయవాదులు కోర్టు సిబ్బందిమునిసిపల్ కార్మికులుతో కలసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం కోర్టు చాంబర్లోని బూజును పూర్తిగా తొలగించి శు భ్రపరిచారు. ఈ సందర్భంగా జడ్జ్ పి. రవి మాట్లాడుతూ హైకోర్టు సర్కులర్ ప్రకారం స్వచ్ఛతహి కార్యక్రమాన్ని కోర్టు ఆవరణలో చేపట్టి శుభ్రపరచామన్నారు. ఈ కార్యక్రమం పరిసరాలు పరిశుభ్రంగా మారాయన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు వారికి తన వంతు అభినందనలను ఆయన తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర కార్వేటినగరం : మండలంలోని ఆర్కేవిబి పేట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎం కిరణ్ కుమార్, దేవి దంపతుల కుమార్తె ఎం హేమ ప్రియదర్శిని 13వ జన్మదిన సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి రాస్ వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం, స్వీట్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహన్ మురళి,నాగేంద్ర రాజు, పొన్నురంగం, బాబు, చలపతి, పయణి, కోటి, శీను, అనిల్, వినోద్, రాస్ కోర్డినేటర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

వైకాపా తీర్థం పుచ్చుకున్న జనసేన కార్యకర్తలు

విశాలాంధ్ర - కుప్పం : గుడుపల్లి మండలం గుండ్ల సాగరం గ్రామ పంచాయతీ గుత్తర్లపల్లి గ్రామంలో జనసేన పార్టీ నుండి 15 మంది జనసేన పార్టీ యువ కార్యకర్తలు ఎమ్మెల్సీ , కుప్పం నియోజకవర్గ వై.కా.పా సమన్వ యకర్త కె.ఆర్.జె భరత్ ఆధ్వర్యంలో వైకాపా నేత వెంకటాచలం సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కార్యకర్తలను ఎమ్మెల్సీ భరత్ అభినందించారు, ఎల్లప్పుడు మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లసాగరం పంచాయతీ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మా నాయన పల్లిలో గాంధీ జయంతి

విశాలాంధ్ర -సదుం : సదుం మండలంతిమ్మానాయనపల్లి గ్రామ పంచాయతీ సచివాలయం నందు సర్పంచ్ (మురళి రెడ్డి)ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ(మంగమ్మ) సచివాలయం కన్వీనర్(వాసు), పంచాయతీ కార్యదర్శి గారు,ఉపాధి హామీ రాకేష్ సచివాలయం స్టాఫ్, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. గాంధీజీ గారి గురించి పలువురు ప్రముఖులు ఆయన గొప్పతనం గురించి తెలియజేయడం జరిగింది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

త్యాగమూర్తుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్య - వారిని స్మరించుకోవడం మన విధి: స్పీకర్

గాంధీజీ కలలు కన్నగ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సాకారమైంది: మంత్రి రోజా

స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తి చిహ్నం ట్రిబ్యూట్ వాల్ కు భూమి పూజ చేయడం గొప్ప శుభ పరిణామం: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి: స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం నివాళి గోడ నిర్మాణానికి గాంధీ జయంతి రోజున భూమి పూజ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, నేడు మనం స్వేచ్ఛగా స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాము అంటే ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలమే అని, భావి తరాలకు వారి గురించి తెలియజేయుటకు ఈ స్ఫూర్తిని తెలిపేలా నివాళిగోడ ఉపయోగపడుతుందని రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా, స్పీకర్ తమ్మినేని సీతారాం హాజరైన ప్రముఖులు సంయుక్తంగా అన్నారు. సోమవారం ఉదయం గాంధీ జయంతి సందర్భంగా చక్ర విజన్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ వారు స్థానిక తిరుపతి శిల్పారామం నందు స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం "నివాళి గోడ (ట్రిబ్యూట్ వాల్)" నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి, స్పీకర్, పుదుచ్చేరి స్పీకర్ ఏంబలం ఆర్ సెల్వం తో కలిసి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వీరితో పాటు తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, తిరుపతి నగర మేయర్ శిరీష, సిఈఓ రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ శ్యామ్ సుందర్ రెడ్డి,చక్ర ఫౌండేషన్ రాజశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆం.ప్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గాంధీ జయంతి నాడు నివాళి గోడ భూమిపూజ లో నాకు పాలుపంచుకునే అవకాశం కల్పించిన మంత్రికి ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి చక్ర ఫౌండేషన్ వారి సహకారం మరువలేనిది అని, ఈ నాటి స్వేచ్ఛా వాయువులు నాటి స్వాతంత్ర్య సమర యోధుల, దేశభక్తుల ప్రాణ త్యాగంతో సాకారమయ్యాయని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సాకారమైందని అన్నారు. అందుకే ఈ జిల్లాలో ఉన్న ప్రతీ పాఠశాల విద్యార్థి, విద్యార్థినులు, యువతకు ఈ ట్రిబ్యూట్ వాల్ దేవాలయాన్ని చూపించి సందర్శింపచేసి రాబోయే తరాలకు ఈ మహనీయుల స్ఫూర్తిని వ్యాపింపచేయాలని కోరుతున్నాను అని, మేము అడగ్గానే చక్ర ఫౌండేషన్ ముందుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పుదుచ్చేరి స్పీకర్ ఆర్ సెల్వం మాట్లాడుతూ చక్ర ఫౌండేషన్ వారి సహకారంతో నేడు స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణార్థం నివాళి గోడ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో మంత్రి రోజా తదితరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తి అడుగుంటుతున్న రోజుల్లో మన దేశానికి స్వాతంత్ర్య సాధన కొరకు ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎంపీ లు గురుమూర్తి, రెడ్డప్ప మేయర్ శిరీషలు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని అన్నారు. నిత్యం సుమారు లక్ష మందికి పైగా సందర్శించే తిరుపతి నగరంలో ఇలాంటి "ట్రిబ్యూట్ వాల్" నిర్మించడం వలన స్వాతంత్ర్య సమరయోధుల గూర్చి ఎక్కువ మంది తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబర్చిన వారికి మొమెంటోలు అందచేసి సత్కరించారు. అలాగే దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న కుటుంబాలను, కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను మంత్రి, స్పీకర్ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఆర్డీ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, శిల్పారామం ఏవో ఖాదర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

మీడియ రక్షణ చట్టం..

కమిషన్ ఏర్పాటు చేయాలి: ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట నిరసన

విశాలాంధ్ర - తిరుపతి: మీడియా రక్షణకు చట్టం, కమిషన్ ఏర్పాటు చేయాలి అని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, కార్యదర్శి నరేంద్ర డిమాండ్ చేశారు. నేడు జర్నలిస్టులు దాడులు, హత్యలు, అరెస్టులు, మాఫియా బెదిరింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపులో భాగంగా సోమవారం ఉదయం తిరుపతి గాంధీ విగ్రహం ఎదుట మౌన ప్రదర్శన నిర్వహించారు. జాతిపిత విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కు రైల్వేలో రాయితీ పాసులను తక్షణం మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రజాసంఘాలు సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యులు రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహారెడ్డి, పద్మనాభం, కోశాధికారి చంద్రబాబు, కార్యవర్గ సభ్యులు రాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరిబాబు, జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, లావణ్య, యూనియన్ నాయకులు కృష్ణయ్య, సుబ్బారాయుడు, మనోజ్, గురుమూర్తి, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగా కే.శివారెడ్డి ఎన్నిక

హర్షం వ్యక్తం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి: బీహార్‌లోని బెగుసరై జిల్లా నందు సెప్టెంబర్ 28వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు జరిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 30వ జాతీయ మహాసభల నందు జాతీయ కార్యదర్శిగా రాష్ట్రానికి చెందిన కామ్రేడ్ కే.శివారెడ్డి ఎన్నిక కావడం పట్ల ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సమితి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కానాల శివారెడ్డి తిరుపతి నగర సహాయ కార్యదర్శిగా , ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఉమ్మడి జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నాయకత్వం వహించి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి చెందిన శివారెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి, తిరుపతి జిల్లా సమితి అధ్యక్షులు నవీన్ కుమార్, కార్యదర్శి ప్రవీణ్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు హర్షం వ్యక్తం చేశారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భారత జాతిపిత మహాత్మగాంధీజీ జయంతి వేడుకలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత స్కౌట్స్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రబాబు రాష్ట్ర మండల సభ్యులు టి రమేష్ బాబు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కర్నూకు కృషి చేయాలన్నారు. ఆయనస్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు, షేక్ అజారుద్దీన్, సుబ్రమణ్యం, ధనుష్, చందు, గైడ్ కెప్టెన్లు సావిత్రి, పార్వతి, సులోచన, నిర్మల, జయశ్రీ, పద్మ, 200 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.

వాకాని కృష్ణ ప్రసాద్‌కు జ్యోతిష్య ప్రముఖ్ బిరుదు

విశాలాంధ్ర-కోట:-బ్రాహ్మణ సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం హైదరాబాద్ మేడిపల్లి ఎం కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన జ్యోతిష్య పండిత మహా సదస్సులో తిరుపతి జిల్లా కోట మండలం సిద్ధవరం గ్రామానికి చెందిన వాకాని కృష్ణ ప్రసాద్ ఆచార్యులు జ్యోతిష్య ప్రముఖ్ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,శృంగేరి పీఠం ఆస్థాన విద్వాంసులు బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ,నూతన వస్త్రాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ,బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపకులు,ప్రధాన కార్యదర్శి బాలశ్రీనివాసులు జ్ఞాపికను బహుకరించారు. ఈకార్యక్రమంలో బిర్లామందిర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు ఎం.లక్ష్మి నరసింహాచార్యులు,ప్రముఖ జ్యోతిష్య పండితులు పాలేపు రాజేశ్వర శర్మ సిద్ధాంతి, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతబాబు,బ్రాహ్మణ సంక్షేమ వేదిక కార్యవర్గ సభ్యులు,ఉభయ తెలుగు రాష్ట్రాలనుండి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు

తప్పుడు కేసులు బనాయించి నిర్బంధించి వేధిండం తగదు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు నగరిలో నిర్వహించిన నిరాహారదీక్షలో పేర్కొన్న ఐటీ ఉద్యోగులు కొన్ని లక్షల కుటుంబాలకు ఐటీ ఉద్యోగాలతో భవిష్యత్తును ఇచ్చిన విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు తప్పుడు కేసులు బనాయించి నిర్బంధించి వేధిండం తగదని ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగుల నిరాహారదీక్షలో పాల్గొన్న ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపీనాథ్ మాట్లాడుతూ ఏ ఆధారాలు లేని స్కిల్ డెవలెప్మెంట్ కేసులో 45ఏళ్ల రాజకీయ జీవితంతో ఎన్నో లక్షల మందికి జీవితాలను ఇచ్చారని ఆయనను 73ఏళ్ల వయస్సులో 20రోజులకు పైగా నిర్బంధించారని ప్రతిపక్ష నేతను జైల్లో పెడితే ఓట్లు వస్తాయనే భ్రమలో జగన్ ఉన్నాడని రానున్న రోజుల్లో ప్రజాకోర్టులో బుద్ధి చెబుతారని తెలిపారు. చెన్నై టీడీపీ ఫోరం అధ్యక్షుడు దాసిని చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు పెట్టి ఎందరికో ఉద్యోగాలు కల్పించరనో ఎర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఎం.రాజేష్, నర్రావుల లక్ష్మీపతి, డి.సునీల్ కుమార్ చింతగుంపల నరేంద్ర, ఎం.దినకర్ కరవాటి రూప పాదర్తి రాజేష్ బాబీ చౌదరి, రావిళ్ల ధనంజయులు, మోహన్ పి.హరి వెంకటేష్ ప్రసాద్, ఐటీడీపీ సభ్యులు మాతయ్య, భాస్కర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి ప్రసాద్, క్రిష్ణన్, తులసిలింగం, బాలాజీ బుజ్జిబాబు, మహేష్, మండల పార్టీ అధ్యక్షులు జి.జీవరత్నం నాయుడు పుత్తూరు టౌన్ డి.రవికుమార్(పుత్తూరు రూరల్ జి రమేష్ బాబునగరి టౌన్ పి.వెంకటేశ్వరరావు నింద్ర జి.రమేష్ రాజు విజయపురం ప్రధానకార్యదర్శులు హేమావతి వడమాలపేట ఎన్.ఎన్.ధనపాల్ పుత్తూరు టౌన్ ఏ.బాలాజీ(పుత్తూరు రూరల్), పురుషోత్తం నాయుడు నగరి రూరల్ తెలుగు మహిళలు లక్ష్మీ ప్రసన్న, గుణభూషణమ్మ, రజిని, మోహన, తెలుగుదేశం నాయకులు నవత బాలాజీ, కె.బాలాజీ సి.షణ్ముగరెడ్డి, ధనంజయ్ యాదవ్ నర్రా జయచంద్ర, గిరి నాయుడు డి.గంగాధరం నాయుడు పురుషోత్తం నాయుడు, టి.నాగరాజు గాలి రమేష్ టి.గిరిబాబు అశోక్ మాణిక్యవాసన్, కపిల్ చౌదరి నికేష్ కుమార్ కబిల్ శరత్ భూపాల్ పాల్గొన్నారు

వెంకట్రామాపురంలో చంద్రబాబు దీక్షకు మద్దతుగా సంఘీభావ దీక్ష

విశాలాంధ్ర - రామచంద్రాపురం : గాంధీ జయంతి సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు జైల్లో ఒక్కరోజు దీక్షను చేపట్టిన సందర్భంగా మండలంలోని వెంకట్రామాపురంలో ఆ పార్టీ నాయకులు ఒకరోజుదీక్ష చేపట్టారు. తెలుగు దేశం పార్టీ పంచాయతీ కన్వీనర్ లోకేష్ ఆద్వర్యంలో ఆ పార్టీ నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష లో చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ట్రెజరీ నాయకుడు ఈతముక్కల ఉమాపతి నాయుడు పాల్గొని దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏమీ ఆధారాలు లేకున్నా రాజకీయ కక్ష తోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆనాడు దేశ సంపదను కొల్లగొడుతున్న తెల్లదొరలను ఎలా తరిమికొట్టామో, ఈనాడు రాష్ట్ర సంపద కొల్లగొడుతూ రాష్ట్రం రావణ రాష్ట్రంగా మార్చిన జగన్ మోహన్ రెడ్డిని 2024వ సంవత్సరంలో జరిగే ఎన్నికలలో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలపరిషత్ అధ్యక్షుడు ఆరి దొరస్వామి నాయుడు, సీనియర్ నాయుకులు గాలి ధనంజయ నాయుడు, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహాత్మునికి కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం తిరుపతి ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మాంగాటి గోపాల్ రెడ్డి, పిసిసి ఎస్సి విభాగం కో చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోపి, వినోద్, దొరరాజు, వెంకటేష్, హరిబాబు, మహేష్ ఉమామహేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

బాబు కోసం ... మేము సైతం

- విప్పర్ల లోకేష్ చౌదరి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి కూడలిలో సోమవారం విప్పర్ల లోకేష్ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు బాబు కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రిలే నిరాహారదీక్ష కార్యక్రమానికి తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్పర్ల లోకేష్ చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకున్నా రాజకీయ కక్షతోనే ఆయన్ను తప్పుడు కేసులో ఇరికించి జైలు పాలు చేశారని ధ్వజమెత్తారు. అలిమినేని మధు, వైకుంఠ శ్రీధర్ నాయుడు,కత్తి సుధాకర్, పేరూరు శ్రీను,చంగమ నాయుడు,విప్పర్ల రమేష్‌నాయుడు,మాజీ ఎంపిటిసి రుద్రయ్య, చెర్లోపల్లి, పుదిపట్ల టిడిపి నాయకులు,కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోట:-స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ151వ జయంతి వేడుకలు కోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో భవాని బజార్ సెంటర్ లో గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు.ఆయనని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ,జడ్పిటిసి దాసరి.కోటేశ్వరరావు,వైకాపా నాయకుడు చేవూరు నాగయ్య,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి క్షేత్రం... భక్తజన సంద్రం

చేతులెత్తేసిన అధికారులు - పోలీసులతో బందోబస్తు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వరుస సెలవుల నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రిలా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి అమ్మవార్ల దర్శనానికి రావడంతో రద్దీని నియంత్రించలేక ఆలయ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది చేతులెత్తేశారు. క్యూలైన్లలో భక్తులకు, ఆలయ సెక్యూరిటీ సిబ్బందికి మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో విధిలేని పరిస్థితిలో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఉదయం నుంచి ఆలయం మూసే వరకు రద్దీ కొనసాగింది. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వచ్చింది. ఆలయ అధికారులు ముందుగా ఈ రద్దీని ఊహించక పోవడం వలనే ఈ పరిస్థితి ఏర్పడింది. మహాశివరాత్రి తరువాత ఇటీవల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో భక్తులు తరలి రావడం ఇదేనని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఆలయ అధికారుల సమాచారం మేరకు సాయంత్రం 6గంటల వరకు 32,158మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయం మూసే వరకు సుమారు ఐదు వేల మంది భక్తులు దర్శనానికి వచ్చి ఉంటారని అధికారులు అంచనా వేశారు.

బాపూజీ సిద్ధాంతాలే నేటి తరానికి ఆదర్శం

విశాలాంధ్ర- తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను విద్యార్థినీ విద్యార్థులు తమ జీవితంలో అన్వయించుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డా. రెడ్డి శేఖర్, డా. సరళ, డా. లీలావతి, డా. వాణి, డా. సంతోష్, విద్యార్థి సంబంధాల అధికారులు డా. గురివి రెడ్డి, డా. చలం, ప్రొఫెసర్లు డా. చంద్రిక, డా. రాజశ్రీ, డా. మంజుల, డా. ప్రసాద్, డా. శైలజ, డా. శాంతిప్రియ, డా. శ్రీలత, డా. సునీత, డా. రవికాంత్, డా. రూపేష్ కుమార్ రెడ్డి, డా. నఫీజ్ ఉమర్, డా. నాగి రెడ్డి, సూపరింటెండెంట్ నాగేశ్వరి, శ్రీనివాసులు జాతీయ సేవా పథకం వాలంటీర్లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షార్ డైరెక్టర్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ ఘనసన్మానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ డైరెక్టర్ రాజరాజన్ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేతుల మీదుగా ఇస్రో డైరెక్టర్ ను మరియు సీనియర్ శాస్త్రవేత్తలను ఘనంగా సత్కరించారు. చంద్రయాన్ 3 రాకెట్ విజయవంతం అవడంతో అగ్రదేశాల సరసన భారత జాతీయ పతాకం రెపరెపలాడినందుకు అభినందిస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని తమిళనాడులోని సీఎం క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు.

గాంధీ జయంతి వేడుకల్లో నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : గాంధీ జయంతి సందర్భంగా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో 154 వ గాంధీ జయంతి వేడుకల్లో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త,వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, అందరూ కౌన్సిలర్లు, అందరూ వైఎస్సార్సీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు మరియు పారిశుధ్య కార్మికులు

చంద్రబాబు కోసం పొర్లు దండాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు పెద్దలు నారా చంద్రబాబునాయుడు రాజమండ్రి సబ్ జైలు నుండి నిర్దోషిగా కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ ఏర్పేడు మండలానికి చెందిన టీడీపీ నాయకులు నాగంపల్లి వద్ద ఉన్న శ్రీ మహానందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. బోర్ల పడుకుని పూజలు చేసిన వారిలో టీడీపీ తెలుగు యువత మండలాధ్యక్షులు ఆమందూరు సర్పంచ్ బొడుగు గుణయాదవ్, కైలాసం గోపాల్ రెడ్డి, కన్నవరం ప్రభాకర్ ,రాచేటి సుబ్రమణ్యం, మునిరత్నం రెడ్డి, కేవీ రమణ తిరుపాల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత పీఆర్ ఈఈ హఠాన్మరణం

గూడూరు పిఆర్ ఉద్యోగుల సంతాపం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పంచాయతీరాజ్ డివిజన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసి, సూపరింటెండింగ్ ఇంజనీర్ గా పదోన్నతిపై అనంతపురంలో రిటైర్డ్ అయిన బి. రవి కుమార్ ఆకస్మిక మృతితో గూడూరు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరినాథ్, డిఈఈ కెవి. రవీంద్ర కుమార్, పంచాయతీరాజ్ డిప్లమో ఇంజనీర్లు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్. రియాజ్ అహ్మద్, డివిజన్లోని ఇంజనీర్లు, సిబ్బంది సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గూడూరులో విధులు నిర్వహించి మంచి అధికారిగా, కార్యదీక్షకునిగా గూడూర్ డివిజన్ పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధికి, పనుల మంజూరులో ఎనలేని సేవనందించారని గుర్తు చేసుకున్నారు. వారి మృతి తీరనిలోటని ఇంజనీర్లు తెలిపారు.

ఆరు మాసాల తర్వాత మా దెబ్బేంటో చూపిస్తాం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆరు మాసాల తరువాత వచ్చేది చంద్రన్న ప్రభుత్వమని ఆ తరువాత ఒక్కొక్క వైసీపీ నాయకుడికి మా దెబ్బేంటో రుచి చూపిస్తామని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హెచ్చరించారు. టీడీపీ కుటుంబానికి చంద్రబాబు, లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి నాలుగు మూలస్తంభాలని... ముఖ్యమంత్రి జగన్ ఎన్ని కుట్రలు చేసినా వాటిని కదల్చలేరని స్పష్టం చేశారు. గాంధీ జయంతి పురస్కరించుకుని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో సత్యాగ్రహ దీక్ష చేపట్టిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం టీడీపీ నాయకులు మహా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుతో తమ బాధ్యతలు బాగా తెలుసొచ్చాయంటూ జగన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేగా బియ్యపు మధు చేయని అక్రమాలు లేవన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినా వెంటనే నయా పైసాతో సహా కక్కిస్తామన్నారు. అదేవిధంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నేతల చేత ఉచ్చ పోయిస్తామన్నారు. బయటకు రావాలంటే వణికిపోయేలా చేస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొజ్జల రిషితా రెడ్డి, తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, చెంచయ్యనాయుడు, రవీంద్రనాథరెడ్డి, విజయకుమార్, గాలి మురళినాయుడు, కామేష్ యాదవ్, పొన్నారావుతో పాటు పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు రిలే దీక్షలో పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయ ఈవో ఆకస్మిక మృతి

మునికృష్ణయ్య భౌతిక కాయానికి నివాళ్లర్పించిన భూమన

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ ఈవో మునికృష్ణయ్య ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక పట్నూలు వీధిలోని వారి నివాసం వద్ద సోమవారం ఉదయం మునికృష్ణయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మునికృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మునికృష్ణయ్య కుటుం బాన్ని ఆదుకుంటామన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ అధికారులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు.

గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దాం

-వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంపీ కండ్రిగలో ఏపీ బీసీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంఘం నాయకులు యానాదిరెడ్డి, దొరబాబురెడ్డి, మునిశేఖర్ రెడ్డి, గురవారెడ్డి, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజాస్వామ్యానికి నాలుగో మూల స్తంభమైన జర్నలిజం నేడు తీవ్ర ప్రమాదంలో పడిందని సామాజిక బాధ్యత కోసం పని చేయాల్సిన జర్నలిజం పెట్టుబడిదారీ వ్యవస్థ చేతిలో కీలు బొమ్మగా మారిపోయిందంటూ పలువురు సీనియర్ పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం 'సేవ్ జర్నలిజం డే' ను నిర్వహించారు. ఇందులో భాగంగా తేరు వీధిలోని జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పాత్రికేయులు నివాళి అర్పించారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాత్ముడికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కామేష్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు రహంతుల్లా, ఎంవీ రమణ, వలిపి శ్రీరాములు, ఈశ్వరయ్య, అంకయ్య, వీసీ వెంకటయ్య, హరీష్, మెహర్, ముని కృష్ణారెడ్డి, కోటేశ్వర బాబు, ముని మోహన్, హరిప్రసాద్, షేక్ రఫీ, చాన్ బేగం పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను నెరవేరుద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: గాంధీజీ ఆశయాలను నెరవేరుద్దామని వైసీపీ మహిళా నేత బియ్యపు పవిత్రారెడ్డి పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, సింగిల్ విండో చైర్మన్ మణి నాయుడు, చంద్రయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు వేమలయ్య, సుబ్రహ్మణ్యం, సర్పంచ్ లు సుబయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, శంకర్,సుబ్రమణ్యంనాయుడు,మణి, దీపక్, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మహాత్మా గాంధీ 154వ జయంతిని వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహానికి సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల. గోపాలరెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా భారతదేశం ఆయన కొనియాడుతుంది విగ్రహం కు పూలమాల వేసి, పిల్లలు కు స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం ఎం ఎం ఎస్ పరీక్షలు పిల్లలుకు నిర్వహించి దానికి సంభంధించిన పుస్తకాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కొత్తపాలెం సర్పంచ్ కేతారి హరిప్రసాద్, మాజీ ఎంపీటీసీ దేవతా సంజీవయ్య, మోహన్ బాబు, పెంచలయ్య, మాజీ సర్పంచ్ ఆనందయ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యాయ పోరాటానికి జనసేన మద్దతు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ సోమవారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'సత్యమేవ జయతే' నిరాహార దీక్షకు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్, జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ... వైసీపీ పతనం ఇప్పటి నుంచి మొదలైందన్నారు. రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా పడకేసిందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం జనసేన - తెలుగుదేశం పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్తాయన్నారు. సంకీర్ణ ప్రభుత్వం స్థాపించి తీరుతామని వైసీపీని గద్దె దించడమే జనసేన - టీడీపీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రసాద్, వెంకటేష్, ముబారక్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు గాండ్ల కులస్థులు సంఘీభావం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా దీక్ష చేస్తున్న నారా భువనేశ్వరికి మద్దతుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితమ్మ గాంధీ జయంతి సందర్భంగా చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు సోమవారం గాండ్ల కులస్థులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వంజవాకం గురుదశరథన్ పాల్గొన్నారు. ఇక టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి నెమళ్లూరు సుబ్రహ్మణ్యం, పేటుపాకం ఆర్ముగం, గోవిందయ్య, రామచంద్రయ్య, కొలత్తురు కుమార్,వంకాయల సిద్దులయ్య, ప్రకాష్,అంజి, శంకరయ్య,కార్తీక్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.